జియాగూడ మహంకాళి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం


పూజలందుకుంటున్న మహంకాళి అమ్మవారు

జియాగూడ: జియాగూడ మహంకాళి ఆలయంలో ఆదివారం ఉగాది నవరాత్రి అమ్మవారి వార్షికోత్సవ ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉగాదిని పురస్కరించుకొని అమ్మవారికి నిత్యా పూజలతో పాటు ప్రతిరోజూ మతేశ్వరికి అభిషేకం, అలంకరణ, నిత్య హోమం, అఖండ హారతి, తీర్థ ప్రసాద వితరణలు ఉంటాయని ఆలయ చైర్మన్ గొడుగు ఆంజనేయులు తెలిపారు. 31న సోమవారం నిత్య పూజలు మధ్యాహ్నం హారతి, అన్న ప్రసాద వితరణ జరుగుతాయన్నారు. 6న ఉదయం 10.55 గంటలకు శ్రీ సీతారాముల కల్యాణమహోత్సవం, అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఆకట్టుకున్న బులుసు అపర్ణ అష్టావధానం


అష్టావధానలో బులుసు అపర్ణ తదితరులు

సుల్తాన్‌బజార్: విశ్వావసు నామ ఉగాది సందర్భంగా ఆదివారం రసతరంగిణి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో ప్రముఖ అవధాని డాక్టర్ బులుసు అపర్ణ అష్టావధానం చేశారు. పృచ్ఛకులుగా డాక్టర్ ఆచార్య ఫణీంద్ర, మరుమాముల దత్తాత్రేయ శర్మ, వీవీ సత్యప్రసాద్, డాక్టర్ వారిజరాణి, డాక్టర్ వాసుదేవ రావు, సరస్వతి రామ శర్మ, సాధన నరసింహాచార్య, డాక్టర్, అవుసుల భాను ప్రకాష్ వ్యవహరించారు. బులుసు అపర్ణ అష్టావధానం అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో రసతరంగిణి అధ్యక్షుడు చిలకమర్రి కిషోర్, కార్యదర్శి టీకేఎల్ఎన్ ఆచార్యులు, కోశాధికారి వంగల రంగనాథ్, పెద్ద ఎత్తున ప్రేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ రావడం ఖాయం


ఉమ మహేందర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

గోల్కొండ: తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ రావడం ఖాయమని బీజేపీ గోల్కొండ జిల్లా అధ్యక్షుడు ఉమామహేందర్ అన్నారు. గుడిమల్కాపూర్ కృష్ణ భవన్‌లో ఆదివారం పార్టీ డివిజన్ కార్యకర్తలు, నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జి టి.అమర్‌సింగ్, రాజు, అక్షయ్ తదితరులున్నారు.

డీఆర్‌టీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా విజయ్‌కుమార్


రామేశ్వర్ కోటెకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న విజయ్‌కుమార్ తదితరులు

గన్‌ఫౌండ్రీ: అబిడ్స్‌లోని డీఆర్టీ (డెబ్ట్ రికవరీ ట్రిబ్యునల్) కోర్ట్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా విజయ్‌కుమార్ ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆదివారం అబిడ్స్‌లోని కోర్ట్ కార్యాలయంలో ఎన్నికలు జరిగాయి. అదేవిధంగా కోర్ట్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా శ్రీధర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా కల్యాణ్‌చక్రవర్తి, జాయింట్ సెక్రెటరిగా ఎ.నరేష్, కోశాధికారిగా ఎస్.శ్రీకాంత్, క్రీడా, సాంస్కృతిక శాఖ కార్యదర్శిగా జి.కిరణ్‌రాజు తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా న్యాయవాదులు పవన్‌కుమార్ యాదవ్, ఆర్.శ్రవణ్‌కుమార్ తదితరులు నూతనంగా గెలుపొందిన వారికి అభినందనలు తెలిపారు.

భూమి పూజ


భూమి పూజలో మాజీ కార్పొరేటర్ పరమేశ్వరీ సింగ్, మహేష్ సింగ్

అబిడ్స్: ధూల్‌పేట్‌లోని శివమందిర్ ప్రాంతంలో మహిళా కళాశాల నిర్మాణ పనులకు పూజలు నిర్వహించారు. ఉగాది పర్వదినం రోజు మాజీ కార్పొరేటర్ పరమేశ్వరీ సింగ్, లోధ్ ఛత్రియ సదర్ పంచాయతి అధ్యక్షులు మహేష్ సింగ్, శొరాజ్ సింగ్, ఆనంద్ సింగ్, రాజేష్‌సింగ్, దేవీ సింగ్‌లు, నిర్మాణ పనులకు పూజలు నిర్వహించారు.

షడ్రుచుల సమ్మేళనం.. ఉగాది పర్వదినం


నానల్‌నగర్ కోవెల రంగనాయక స్వామి ఆలయ ప్రాంగణంలో..

అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ఆదివారం విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు. పంచాంగ శ్రవణంతో ఆలయాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పంచాంగం వినడానికి భక్తులు పెద్ద ఎత్తున సంప్రదాయ దుస్తువుల్లో ఆలయానికి తరలివచ్చారు. ప్రజలు వారి ఇళ్లలో పూజలు చేసి ఉగాది పచ్చడిని ప్రసాదంగా స్వీకరించారు.
– అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల బృందం


గోల్కొండ కోట మహంకాళి ఆలయం వద్ద..


రిసాల బజార్‌లో..


ఆసిఫ్‌నగర్ నారాయణ ఈ టెక్నో స్కూల్‌లో..


ఇమాంపురా రేణుకా ఎల్లమ్మ ఆలయంలో..


ప్రత్యేక అలంకరణలో మీరాలంమండి అమ్మవారు


చాంద్రాయణగుట్టలో..


పూజల్లో గోషామహల్ కాంగ్రెస్ నాయకులు మమతా గుప్తా, సంతోష్‌గుప్తా


సంజయ్‌నగర్ నల్లపోచమ్మ ఆలయంలో..


ఆసిఫ్‌నగర్ దత్తాత్రేయ కాలనీలో అన్నదానం


ఆర్యవైశ్య సంఘం లాల్‌దర్వాజా గౌలిపురా ఆధ్వర్యంలో పంచాంగ పఠనం


వేడుకల్లో బీఆర్ఎస్ నాయకుడు ఆనంద్‌కుమార్ గౌడ్, సుమన్ కుమార్ తదితరులు

అమ్మవారి దర్శనం..పోటెత్తిన భక్త జనం


భాగ్యలక్ష్మి అమ్మవారి దర్శనానికి క్యూ కట్టిన భక్తులు

చార్మినార్: చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. ఆలయంలో ఉగాది, చైత్ర నవరాత్రి మహోత్సవ వేడుకలు ఆదివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈనెల 30న ప్రారంభమైన ఈ వేడుకలు ఏప్రిల్ 6వ తేదీ వరకు జరగనున్నాయని ఉత్సవాల నిర్వాహకులు తెలిపారు. ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 వరకు ఘట స్థాపన పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మాతారాణి అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఏప్రిల్ 5న రాత్రి 7 నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు అష్టమి హవన్ పూజా కార్యక్రమాలు ఉంటాయని ఆలయ ట్రస్టీ శశికళ తెలిపారు. ఆరోజు అమ్మవారు మోహిని రూపంలో దర్శనమిస్తారని, చెప్పన్ బోగ్ పూజా కార్యక్రమాలు కూడా ఉంటాయన్నారు. ఏప్రిల్ 6న అంటే.. నవమి నాడు భాగ్యలక్ష్మి అమ్మవారి పల్లకీ సేవ శోభాయాత్ర ఉంటుందన్నారు. సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఈ భవ్య శోభాయాత్ర కొనసాగుతుందన్నారు.

తాగునీటి పైప్‌లైన్‌కు మరమ్మతులు


మరమ్మతులు చేపడుతున్న సిబ్బంది, పరిశీలిస్తున్న చంద్రమోహన్ గౌడ్

గౌలిపురా: హనుమాన్‌నగర్ ఫేజ్–3 కాలనీకి సరఫరా అయ్యే తాగునీటి పైప్‌లైన్ జాయింట్ పగిలిపోయి 15 రోజులుగా స్థానిక, పరిసర ప్రాంతాల బస్తీలకు తాగునీరు అందక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయమై పీఐ హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు గడ్డమీది చంద్రమోహన్‌గౌడ్ అలియాబాద్ జలమండలి డివిజన్ డీజీఎం, జీఎంలకు ఫిర్యాదు చేసి మరమ్మతులు చేపట్టాలని సూచించారు. దీంతో సంబంధిత అధికారులు తాగునీటి పైప్‌లైన్‌కు మరమ్మతు పనులను చేపట్టారు. దీంతో యధావిధిగా నీటి సరఫరా జరుగుతుంది.

పంచాంగ శ్రవణంపై బండి సంజయ్ వ్యాఖ్యలు దారుణం


గౌరీ సతీష్

అఫ్జల్‌గంజ్: బీజేపీ కేంద్ర మంత్రి బండి సంజయ్ పంచాంగ శ్రవణంపై చేసిన వ్యాఖ్యలు దారుణమని టీపీసీసీ కార్యదర్శి గౌరీ సతీష్ పేర్కొన్నారు. ఉగాది పర్వదినం రోజు ప్రభుత్వం నిర్వహించే పంచాంగంలో పంచాంగ శ్రవణంపై మంత్రి బండి సంజయ్ అవివేకంగా మాట్లాడారన్నారు. ఆదివారం గౌరీసతీష్ విలేకర్లతో మాట్లాడుతూ..పంచాంగ శ్రవణంలో అక్కడక్కడ అధికారులు, ప్రజాప్రతినిధులు పంచాంగ శ్రవణం ప్రస్తావించే సమయంలో పంచాంగాన్ని శ్రవణం చేస్తున్న పండితులపై, పంచాంగంపై కేంద్రమంత్రిగా ఉన్న బండి సంజయ్ మతిస్థిమితం లేని వ్యక్తిగా మాట్లాడారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి వచ్చే నిధులను తెచ్చే దమ్ము మాత్రం బండి సంజయ్‌కి లేదన్నారు. రాష్ట్రానికి వచ్చే నిధులతో పాటు కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు తెప్పించి రాష్ట్రాభివృద్ధికి దోహద పడాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఎందుకు బడ్జెట్ కేటాయించాలేదని ప్రశ్నించారు.

కార్యకర్తలు బీజేపీ పటిష్టతకు కృషి చేయాలి




గోల్కొండ: కార్యకర్తలు బీజేపీ పటిష్టతకు కృషి చేయాలని అటువంటి వారికే పార్టీలో గుర్తింపు ఉంటుందని బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షుడు గందమల్ల ఆనంద్‌గౌడ్ అన్నారు. బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యాలయ సహ కార్యదర్శి ప్రభు పూజారి ఆదివారం ఆయనను కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆనంద్‌గౌడ్ మాట్లాడుతూ బీజేపీ వర్గాలన్ని కలిసికట్టుగా పని చేయడం వల్లే రాష్ట్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ మెజార్టీ సాధించిందన్నారు. ఎమ్మెల్సీ రెండు సీట్లు తమ పార్టీ గెలుచుకోవడం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జీర్ణించుకోలేకపోతున్నారు.

ఇఫ్తార్ విందు



గోల్కొండ: గోల్కొండ కఠోరా హౌస్ వద్ద ఆదివారం షకీల్ అలీఖాన్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో గోల్కొండ ఏసీపీ సయ్యద్ ఫయాజ్, ఇన్‌స్పెక్టర్ సైదులు, టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఖలీల్‌పాషా, ఖారీ మతీన్ అలీషా ఖాద్రీ, పాషాభాయ్ పాల్గొన్నారు.





రంజాన్‌ను పురస్కరించుకొని వస్త్రాలు, పండగ సామగ్రి కొనుగోలు చేసేందుకు వస్తున్న వారితో చార్మినార్ పరిసర ప్రాంతాలు ఆదివారం కిటకిటలాడాయి. ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు ఆయా ప్రాంతాలు ఇసుకవేస్తే రాలని జనంతో కిక్కిరిపోయాయి. ఇతర ప్రాంతాల నుంచి సైతం ప్రజలు తరలివస్తుండటంతో ట్రాఫిక్ జామ్‌తో కాస్త ఇబ్బందులు తలెత్తాయి.
– సాక్షి, సిటీబ్యూరో

రంజాన్ ప్రార్థనలకు ఈద్గాలు ముస్తాబు


ముస్తాబైన గోల్కొండ కుతుబ్‌షాహీ ఈద్గా

గోల్కొండ: రంజాన్ ప్రార్థనల కోసం కార్వాన్ నియోజకవర్గంలోని ఈద్గాలు ముస్తాబయ్యాయి. పాంచ్‌ఖానా ఈద్గా, కుతుబ్‌షాహీ ఈద్గా, హకీంపేట్ ఈద్గాలతో పాటు గోల్కొండలోని ఒవైసీ ప్లే గ్రౌండ్‌లు ప్రార్థనలకు ముస్తాబవుతున్నాయి. మరోవైపు మాసాబ్‌ట్యాంక్ హాకీ గ్రౌండ్ ఈద్గా, అహ్మద్‌నగర్‌లోని జామా మసీదుతో పాటు మెహిదీపట్నం, టోలిచౌకీ, గోల్కొండలోని ప్రధాన జామా మసీదులు రంజాన్ ప్రార్థనలకు ముస్తాబవుతున్నాయి. నగరంలో అతిపెద్ద ఈద్గాలలో ఒకటైన కుతుబ్‌షాహీ ఈద్గాను సంస్కృతిక పర్యాటక శాఖ అధికారులు ముస్తాబు చేస్తున్నారు. ఈద్గాల వద్ద తాత్కాలిక ప్రాతిపదికన వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేస్తున్నారు. దీనికి తోడు అన్ని ఈద్గాల వద్ద టెంట్లు వేసి బయోటాయిలెట్లను కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఒవైసీ ప్లే గ్రౌండ్‌ను చదును చేసి అక్కడ వ్యర్థాలను తొలగించి ప్రార్థనలకు ముస్తాబు చేశారు. అదే విధంగా లంగర్‌హౌస్‌లోని పాంచ్‌ఖానా ఈద్గాలో కూడా రంజాన్ ప్రార్థలన ఏర్పాట్లు చివరి దశలో ఉన్నాయి.

రంజాన్ ప్రార్థనల వేళలు..

- డెక్కన్ పార్కు కుతుబ్‌షాహీ ఈద్గాలో ఉదయం 9.15 గంటలకు.
- హకీంషా బాబా ఈద్గాలో ఉదయం 9:30 గంటలకు.
- లంగర్‌హౌస్ పెన్షన్‌పురా ఈద్గాలో ఉదయం 9 గంటలకు.
- గోల్కొండ ఒవైసీ ప్లే గ్రౌండ్ ఈద్గాలో ఉదయం 9:45 గంటలకు.
- లంగర్‌హౌస్ పాంచ్‌ఖానా ఈద్గాలో ఉదయం 10 గంటలకు.